సంపుటి: 1 | సంచిక: 112 | పేజీలు: 4 | వెల: 2/- www.yaadharthavaadhi.in సోమవారం, 21 నవంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

కాలేజీ రోజుల్లోనే నన్ను

హీరోలా చూసేవారు

'రాజీనామా' నాటకంలో ఉత్తమ నటుడిగా బహుమతి: చిరంజీవి

అప్పుడే నా జీవితంలో నటుణ్ణి కావాలనే బీజం పడింది

రాజకీయాలు తన మనస్తత్వానికి సరిపోలేదు

తమ్ముడు పవన్‌ను ప్రజలు ఆశీర్వదిస్తారు

అన్నింటిని తట్టుకునే శక్తి తమ్ముడు పవన్‌లో ఉంది

తను చదువుకున్న కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో చిరంజీవి

హైదరాబాద్ నవంబర్ 20 (యదార్థవాది) : నేను నటుణ్ణి కావాలనే బీజం పడింది వైఎన్ఎం కాలేజ్‌లోనే! అక్కడ వేసిన 'రాజీనామా' నాటకంలో పాత్రకు ఉత్తమ నటుడిగా బహుమతి అందుకున్నా. అప్పట్లోనే కాలేజ్‌లో అమ్మాయిలు నన్ను హీరోలా చూసేవారు. ఆ రోజే నాలో నటుడు ఉన్నాడని గ్రహించాను. ఆ లక్ష్యంతోనే ముందుకెళ్లా" అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన చదివిన నరసాపురం వైఎన్ఎం కాలేజ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి పాల్గొని తన చిన్ననాటి మిత్రులను కలిశారు. ఉదయం 10.30 నిమిషాలకు విచ్చేసిన ఆయన మధ్యాహ్నాన్నం రెండు గంటల వరకూ కాలేజ్‌లో సీనియర్స్, జూనియర్స్, మిత్రులతో కలిసి సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈ కార్యక్రమం గురించి చెప్పగానే చాలా ఎగ్జైట్ అయ్యా. అయితే షూటింగ్ వల్ల కుదురుతుందో లేదో అని ఆలోచించా. కానీ గతంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం గురించి తెలుసుకున్నాక తప్పకుండా హాజరు కావాలనిపించింది. ఇక్కడికి రావడానికి ముందు రోజు 'వాల్తేరు వీరయ్య' సెట్‌లో అదోలా ఉండడం గమనించిన దర్శకుడు 'ఏం సార్ ఆరోగ్యం బాగోలేదా? షూటింగ్ క్యాన్సిల్ చేద్దామా? అనడిగారు. అలా ఏం లేదు.. రేపు మా కాలేజ్ పాత మిత్రులు అందరినీ కలవబోతున్నా... చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. అప్పటి రోజులు గుర్తొచ్చాయి.. అందుకే' అని అన్నాను. నిజంగా.. నాకు కాలేజ్ రోజులు కళ్ల ముందు మెదిలాయి. అక్కడి గోదావరి, కాలేజీ ఆవరణ, షెడ్డులు, మరిచెట్లు ఇలా అన్ని కళ్ల ముందుకొచ్చి తరువాయి 2లో

గిరిజనులకు ద్రోహం చేసిన

మోడీ ప్రభుత్వం

యూపీఏ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పాటుపడిందన్న రాహుల్ గాంధీ

బుల్ఢానా వినవంబర్ 20 (యదార్థవాది) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజనులకు పలు రకాలుగా ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. యుపిఏ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి వారి భవిష్యత్తుకు తీసుకువచ్చిన పలు చట్టాలను, తీసుకున్న పలు చర్యలను మోడీ నాయకత్వపు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసిందని, ఇది ఆదివాసీల భవిష్యత్తుకు గండికొట్టే తిరోగమన చర్యనే అవుతుందని రాహుల్ చెప్పారు. మహారాష్ట్రలోని బుల్ఢానా జిల్లాలోని జల్గావ్ జమోద్‌లో ఆదివాసీ మహిళా కార్యకర్తల సమ్మేళనం ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. గిరిజనుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వానికి పట్టింపు లేదని, ఇది చాలా తీవ్ర విషయం అవుతుందని అందోళన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం, భూ హక్కులు , పంచాయతీరాజ్ చట్టం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్ల వంటి వాటిలో అంతా కుడిఎడమల దగా వ్యవహారం సాగుతోందని విమర్శించారు. ప్రధాని మోడీ గిరిజనులను పలు రకాలుగా పిలుస్తారని వారిని వనవాసీలు అంటారు.ఆదివాసీలు వనవాసిల పదానికి చాలా తేడా ఉందని రాహుల్ తెలిపారు. వనవాసిలని వారిని సంబోధించడం ద్వారా ప్రధాని మోడీ గిరిజనులను తరువాయి 2లో



కోటి దాటిన యాదగిరీషుని ఆదాయం

భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు

యాదగిరిగుట్ట నవంబర్ 20 (యదార్థవాది) యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి మరోసారి రికార్డు స్థాయిల ఆదాయం లభించింది. కార్తీకమాసం చివరి వారం కావడంతో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం చివరి వారం కావడంతో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవుదినం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శివాలయం, కార్తీక దీపారాధన, వ్రత మండపాలతో పాటు కొండపై ఎక్కడ చూసినా భక్తుల తరువాయి 2లో

నైట్ క్లబ్ కాల్పుల్లో..

ఐదుగురి మృతి

18 మందికి తీవ్ర గాయాలు

నవంబర్ 20 (యదార్థవాది) : అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. కొలరాడోలోని ఓ నైట్ క్లబ్లో జరిగిన కాల్పుల్లో ఐదుగురు మృతి చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. కొలరాడో స్ప్రింగ్స్ శివారులోని తరువాయి 2లో

టీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను

తిప్పి కొట్టండి

పార్టీ శ్రేణులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నేతల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ కలిసి పనిచేయాలని హితవు 2లో

గుజరాత్‌ను తీర్చిదిద్దేందుకు

మరో అవకాశం ఇవ్వండి

ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

గాంధీ నగర్, నవంబర్ 20 (యదార్థవాది) : గుజరాత్ శాసన సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి చెందిన, సౌభాగ్యవంతమైన రాష్ట్రంగా గుజరాత్‌ను తీర్చిదిద్దడమే తమ పార్టీ లక్ష్యమని చెప్తున్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రజల ఆశీర్వాదాలు కావాలని కోరుతున్నారు. గుజరాతీలు, కచ్-కథియవాడ్ ప్రజలు తన గురువులని, వారి ఆశీర్వాదాలు తనకు కావాలని కోరుతున్నారు. రాజ్‌కోట్ జిల్లా ధోరాజీలో ఆదివారం జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, గుజరాత్ ప్రజలు తన గురువులని చెప్పారు. వారి ఆశీర్వాదాలు తనకు కావాలన్నారు. గుజరాత్ ప్రజలు, కచ్-కథియవాడ్ ప్రజలు తన గురువులని, వారు తనకు శిక్షణనిచ్చి, తనను అభివృద్ధి చేశారని చెప్పారు. అభివృద్ధి తరువాయి 2లో

కెడెట్ కెప్టెన్ వరకూ వెళ్లా. అందులోనూ హయ్యస్ట్ పీక్స్‌ని చూశా. ఏదైనా ఒకటి తలిస్తే అంతు చూడదం అలవాటైంది. అయితే అది నా మనసులోంచి రాకపోతే నేను దాని అంతు చూడలేను. అలా నేను రాణించలేని రంగం ఏంటో అందరికీ తెలుసు(రాజకీయాలను ఉద్దేశించి). అందుకే మళ్లీ వెనక్కి వచ్చేశాను" అని చిరంజీవి అన్నారు. ఇకముందు తన రాజకీయ ఆశయాలను ఆదర్శాలను తమ్ముడు పవన్ లో చూసుకుంటానని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

గిరిజనులకు ద్రోహం చేసిన మోడీ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

వారు ఎప్పుడూ అడవి మనుష్యులుగా ఉండాలని నిర్దేశిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. వారిని అటవీప్రాంతానికి పరిమితం చేయడం, వారు నగరాల ప్రవేశానికి నిషిద్ధం, వారిలో డాక్టర్లు, ఇంజనీర్లు రాకూడదు, వారు జీవితకాలంలో విమానాలు ఎక్కే పరిస్థితి రాకూడదనేదే బిజెపి నేతల పెద్ద ఆలోచన అని రాహుల్ స్పందించారు. ఆదివాసీలు అంటే ఈ దేశానికి ఆది వ్యక్తులు వారిదే ఈ దేశం, ఈ దేశానికి వారే యజమానులు అని తనకు తన నానమ్మ ఇందిరా గాంధీ తరచూ చెపుతూ ఉండేదని రాహుల్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గిరిజనుల చరిత్రను, వారి సంస్కృతిని తెలుసుకోలేకపోతే ఇక ఈ దేశం గురించి ఏం చెపుతారు, ఏం పాలిస్తారని బిజెపికి రాహుల్ చురకలు పెట్టారు.

గుజరాత్‌ను తీర్చిదిద్దేందుకు మరో అవకాశం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన, సౌభాగ్యవంతమైన రాష్ట్రంగా గుజరాత్‌ను తీర్చిదిద్దడమే బీజేపీ లక్ష్యమని చెప్పారు. "అందుకే మీ ఆశీర్వాదాలు నాకు ముఖ్యం" అని చెప్పారు. రెండు దశాబ్దాలపాటు సమైక్యంగా కృషి చేసినందుకే బీజేపీ ప్రజల ఆశీర్వాదాలను పుష్కలంగా పొందుతోందని చెప్పారు. కచ్ ఎడారి పెద్ద సమస్యగా ఉండేదని, దానిని గుజరాత్ కమానుద్వారంగా అభివృద్ధి చేశామని చెప్పారు. గుజరాత్‌లోని సౌరాష్ట్రలో అమ్రేలీ, బోటాడ్‌లలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో మోదీ ఆదివారం మాట్లాడారు. అంతకుముందు ఆయన సోమనాథ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వెరవల్ పట్టణంలో జరిగిన ప్రచార సభలో కూడా ఆయన మాట్లాడారు. ఆయన గుజరాత్ పర్యటన శనివారం ప్రారంభమైంది. గుజరాత్‌లో 182 శాసన సభ స్థానాలున్నాయి. డిసెంబరు 1, 5 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది, డిసెంబరు 8న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతాయి.

టీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టండి

హైదరాబాద్ నవంబర్ 20 (యదార్థవాది) : ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ భాజపా అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చిన్నచిన్న భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ అందరం కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. శామీర్ పేటలో మూడు రోజుల పాటు జరగనున్న భాజపా శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. "భాజపాపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీ విపక్ష పార్టీపై విమర్శలు చేస్తోంది. రాష్ట్రంలో చేసిన పనులు చెప్పుకోలేక తెరాస తప్పుడు ప్రచారం చేస్తోంది. సంక్షేమ పథకాలు అపుతామని బెదిరించి మునుగోడులో తెరాస గెలిచింది. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంలో పార్టీ శ్రేణులంతా దూకుడుగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాష్ట్ర ఇన్చార్జి తరుణ్ చుగ్, పార్టీ ఎమ్మెల్యేలు, కార్యదర్శులు హాజరయ్యారు.

నైట్ క్లబ్ కాల్పుల్లో.. ఐదుగురి మృతి

వాషింగ్టన్ నవంబర్ 20 (యదార్థవాది) : అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. కొలరాడోలోని ఓ నైట్ క్లబ్లో జరిగిన కాల్పుల్లో ఐదుగురు మృతి చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. కొలరాడో స్ప్రింగ్స్ శివారులోని 'క్లబ్ క్యూ'లో ఈ ఘటన జరిగినట్లు స్థానిక పోలీస్ లెఫ్టినెంట్ పమేలా కాస్ట్రో మీడియాకు వెల్లడించారు. తమకు శనివారం అర్ధరాత్రి ఈ మేరకు సమాచారం అందినట్లు తెలిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఘటనాస్థలాన్ని చుట్టుముట్టారని, ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ నైట్ క్లబ్బులు ప్రత్యేకంగా స్వలింగ సంపర్కుల కోసం నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. తాజా ఘటనపై సామాజిక మాధ్యమాల వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఇది తమ సమాజంపై జరిగిన ద్వేషపూరిత దాడిగా పేర్కొంది. మరోవైపు.. పోలీసులు ఈ ఘటన వెనుక కారణాలు, ఆయుధ వివరాల వంటి సమాచారం. వెల్లడించలేదు. గతంలోనూ ఓర్లాండోలోని ఓ స్వలింగ సంపర్కుల నైట్ క్లబ్లో జరిగిన కాల్పుల ఘటనలో 49 మంది మృతి చెందారు. నిందితుడిని పోలీసులు అక్కడే తుదముట్టించారు.

కెసిఆర్ కాళ్లు మొక్కడం అదృష్టం

కొత్తగూడెం, నవంబర్ 20 (యదార్థవాది) : తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ జి. శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు పితృ సామానులని ఆయన పాద పద్మాలు తాకడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్ కాళ్లు మొక్కడాన్ని సమర్థించుకున్నారు. ఒక్కసారి కాదు వందసార్లు బరాబర్ మొక్కుతానని అన్నారు. ఒక వ్యక్తి సేవ చేయడానికి వస్తే ఆ వక్తిని ఎలా బలహీన పరచాలి? ఎలా దూరం చేయాలి? అనే కుట్రలు చేస్తున్నారంటూ ఆయనను నెగెటివ్ ప్రచారం చేస్తున్న వారిపై కామెంట్స్ చేశారు.ఇదిలా ఉంటే,ఇటీవల ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిమిషం వ్యవధిలోనే డీహెచ్ రెండు సార్లు కేసీఆర్‌కు పాదాభివందనం చేసిన వీడియో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయిన సంగతి తెలిసిందే.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

అల్వాల్, నవంబర్ 20, (యదార్థవాది) : అల్వాల్, మచ్చబొల్లారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. మచ్చ బొల్లారంలోని (లాల్ దాస్ మర్) గ్యారాముఖి హనుమాన్ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పద్మశాలి కుల బంధువులు హాజరైనారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు సిద్ధుల ప్రకాష్, పాండురంగారావు, అధ్యక్షులు బోగ బాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ సేవకులు డాక్టర్ తటికొండ పట్టాభి సోదరులు కమలయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కలిసికట్టుగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో చేరి మన హక్కులను సాధించుకునే దిశగా కృషి చేయాలన్నారు. కుల బంధువులు సంఘ సేవకులకు ఎల్లప్పుడూ సహాయ, సహకారాలు అందిస్తూ సంఘం పురోగాభివృద్ధికి కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దేశబత్తిని నర్సింగ్ రావు, గోపి, శ్రీనివాస్ రాజు, నర్సింహా సుకన్య, భాగ్య, జ్యోతి శాంత, బాలకిషన్, రచ్చ నరేష్, ఉప్పలయ్య ముకుందం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దీపారాధన స్టాళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు..

మరోసారి రికార్డు స్థాయి ఆదాయం

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి ఆదివారం వివిధ కైంకర్యాల ద్వారా రూ.1.16.13,977ల ఆదాయం లభించిందని ఆలయ ఈవో తెలిపారు.

కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ. 9,75,000, సువర్ణ పుష్పార్చన రూ.2.52,348, వేద ఆశీర్వ చనం రూ.19.800, శివాలయం రూ.32,000, అన్నదానము రూ.55,659, బ్రేక్ దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ.9.75,000లు ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు - వెల్లడించారు..

లక్కవరంలో రేపు ఉచిత వైద్య శిబిరం

లక్కవరం, నవంబర్ 20 (యదార్థవాది) : 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా, లిదియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో మలికిపురం మండలం లక్కవరం లో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. కిమ్స్ హాస్పిటల్ అమలాపురం, సాయి సంజీవని హాస్పిటల్ మల్కిపురం, సహకారంతో లక్కవరం ఎంజి గార్డెన్స్ వద్ద ఉచిత మెగా శిబిరం ఏర్పాటు చేయబడుతుందని, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత క్రీడలలో రాణించాలి

గోకవరం, నవంబర్ 20 (యదార్థవాది) : యువతక్రీడలో రాణించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కృష్ణునిపాలెం గ్రామంలోని పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్న కార్తీకమాస ఉత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన కబాడీ పోటీలు పోరా హోరీగా ముగిసాయి. ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. గోకవరం జట్టు విజేతగా నిలవగా వీరికి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు సమకూర్చిన రూ.10వేలు నగదు, ట్రోఫిలను అందించారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన మల్లిసాల జట్టుకు తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మండిగ బాలాజీ సమకూర్చిన రూ.ఏడు వేలు నగదు, ట్రోఫి, మూడో స్థానంలో నిలిచిన శ్రీరంగపట్నం జట్టుకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లాడ అరుణ, శేరు మణికంఠ సమకూర్చిన నాలుగు వేలు నగదు, ట్రోఫి, నాలుగో స్థానంలో నిలిచిన గాధరాడ జట్టుకు ఓరుగంటి సునీల్ సమకూర్చిన రెండు వేల నగదు ట్రోఫీలను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నబాబు, మడిగ బాలాజీ, గంగాధర్, సిద్ధ చంటి, గుండా శివ, బొలగొండ రాజారెడ్డి,సిద్దా సురేష్,గొర్రిపూడి పోసి బాబు, మండిగ శ్రీనివాస్ కొంగరపు.రాజు గొర్రిపూడి.చిన్న, ఆదం. మణికంఠ,రౌతు. సాయి, మండిగ కోదండ రామా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రధానోపాధ్యాయులు నేనావత్ హన్మంతు నాయక్

తాండూరు, నవంబర్ 20 (యదార్థవాది) : బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నేనావత్ హన్మంతు నాయక్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులైన విద్యార్థులు తరగతి గదులకు వెళ్లి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించిన అనంతరం, సమావేశంలో తమ అనుభవాలను పంచుకున్నారు. దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నేనావత్ హన్మంతు నాయక్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని, ఇంటికి వెళ్ళినానంతరం చదువుకుంటే తప్పకుండా ఉన్నత స్థాయిలో ఉంటారని సూచించారు. ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

వన భోజనాలతో ఆధ్యాత్మిక చింతన

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా

బాలాపూర్, నవంబర్ 20, (యదార్థవాది) : కార్తీకమాసంలో వనబోజనాలతో ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆరోగ్యం, ఆనందాలను కలిగిస్తాయని బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం నాడు బాలాపూర్, మీర్పేట్, జల్పల్లి, నాదర్ గుల్ ఆర్యవైశ్య సంఘాల సౌజన్యంతో కార్తీకమాస వనబోజనాలకై వనపర్తి జిల్లా శ్రీ రంగపురం లో గల చారిత్రాత్మక పుణ్యక్షేత్రం శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చేసినట్లుగా శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్ పేట్ పరిసర ప్రాంతాలనుండి సుమారు ఆరు వందల మంది భక్తులతో వెళ్లి స్వామీ వారి సన్నిధిలో రెండు వందల జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామివారి వ్రతాలు చేసినట్లుగా తెలిపారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను దర్శించుకొని వనబోజనాలు చేశారని అన్నారు. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో విందు భోజనాలు చేయడంతో మనశ్శాంతి, ఉత్సాహం ఇస్తామని అన్నారు. మహిళలు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఉల్లాసంగా జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి ఇరివింటి సురేష్ గుప్తా, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు మంచన లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి మాధవి కోశాధికారి గందె వనజ మండల సంఘం ఆర్గనైజర్లు అన్నారం సురేష్ గుప్త మంచన ప్రేమ్ కుమార్ గుప్తా, బడంగ్ పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తునుపునూరి శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు గుప్తా, కోశాధికారి వంగాల ఓంకారం గుప్త, మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విట్టా శ్రీనివాస్ గుప్తా జల్పెల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆకుల చంద్ర ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పూరి హరినాథ్ గుప్తా, కోశాధికారి పైడా సతీష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు

మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

షాద్‌నగర్ నవంబరు 20 (యదార్థవాది) : షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందుర్గ్ మండల మాల మహానాడు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా వనంపల్లి అంజయ్య యూత్ అధ్యక్షులుగా కొనింటి అశోక్ ను ఏకగ్రీవంగా .సంగం కోసం మాలల సమస్యల పైన పని చేయాలని కోరుతు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మాల షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ నియోజక వర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు కబ్బిరి మల్లేష్ షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు శ్రీన, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్ మరియు జగదీశ్వర్, చేర్కుపల్లి శ్రీకాంత్, పోతురాజ్ మధు, బ్యాగరి రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యాశాఖలో

కీలక మార్పులు..

సంగారెడ్డి నవంబర్ 20 (యదార్థవాది) ఉన్నత విద్యాశాఖలో ఏపీ ప్రభుత్వం హికీలక మార్పులు చేసింది. విద్యార్థులకు, ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా అటెండెన్స్ విధానాన్ని తీసుకురానుంది. ఈ నెలాఖరులోగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసేందుకు ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. డిగ్రీ, కాంజినీరింగ్, ఫార్మసీ, జగ్రికల్చర్ వంటి కోర్సుల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫు ఈ ఫేషియల్ రికగ్మిషన్ ద్వారా హాజరు నమోదు చేయనుంది ప్రభుత్వం. కేవలం రెండు నిమిషాల్లోనే విద్యార్థుల హాజరు నమోదు చేసేసేలా యాప్స్ ను రెడీ చేయనున్నారు. జియో ట్యాగింగ్ సాంకేతికత ద్వారా ఆయా కాలేజీల్లో మాత్రమే యాప్ పని చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విధానాన్ని డిసెంబర్ మొదటివారం నుంచి అమలు చేయనున్నారు. అప్పటి వరకూ కాలేజీల్లో విద్యార్థులు హాజరును అటెండెన్స్ ద్వారా తీసుకునే వాళ్లు. ఇక నుంచి ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా డైరెక్ట్ గా విద్యార్థుల హాజరు నమోదు కానుంది.. కాగా జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలపై దృష్టి సారించాడు, ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల భవనాలు, మైదానాలు, టాయిలెట్స్ అభివృద్ధికి నిధులు విడుదల చేశారు. అంతేకాదు తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి చదువుతున్న విద్యార్థులకు అమ్మ ఎ బండి లాంటి పథకాలను జీవులు చేస్తున్నారు. డిగ్రీ చదివే వాళ్లకు ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి పథకాలను ఆతులుస్తున్నారు.

సూర్యాపేట, నవంబర్20 (యదార్థవాది) : తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కి హుజూర్ నగర్ తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. ముదిరాజుల కార్తీక వనభోజన కార్యక్రమానికి కోదాడ వచ్చిన ఆయనకు హుజూర్ నగర్ తెలుగు తమ్ముళ్లు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు మాలోతు నాగు నాయక్, గరిడపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ వెంకట్రావు నాయక్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే మస్తాన్, సీనియర్ నాయకులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్, తెలుగు యువత నాయకులు తురక గోపి ముదిరాజ్, తెలుగు యువత నాయకులు పెండెం అంజయ్య గౌడ్, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం లో అన్నదానం

మల్కాపురం, నవంబర్ 20 (యదార్థవాది) : విశాఖపట్నం జిల్లా మల్కాపురం దుర్గ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. నక్కా సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 62 వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, మల్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ లూథర్ బాబు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు అధికంగా పాల్గొన్నారు.

అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా బాలుర వసతి గృహం

మధురవాడ, నవంబర్20 (యదార్థవాది) అసాంఘీక కార్యక్రమాలకు అడ్డగా మధురవాడ సాంఘీక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతిగృహం 1 నిలిచిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వార్డెన్ బ్రహ్మానందం నిర్లక్ష్యంతో, పరిసర ప్రాంత ఆకతాయిలు వసతి గృహంలోని విద్యార్థులను బెదిరించి రాత్రి పగలు తేడా లేకుండా లోనికి ప్రవేశించి, మొదటి అంతస్తు దాబాపై తమ అసంఘీక కార్యకలాపాలను నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. చీకటి పడితే నిత్యం వసతి గృహంపై చేరుకుంటారు. స్థానిక మందుబాబులు, జూదరులు, గ్రూపులుగా యదేచ్ఛగా మద్యం, మత్తు పదార్థాలు సేవిస్తున్నారు. అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ జూదం ఆడుతూ, కిక్కు తలకెక్కిన తరువాత పరుష పదజాలంతో పెద్దపెద్ద అరుపులు కేకలు, వేస్తుండడంతో విద్యార్థులు స్థానికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

అనకాపల్లి జిల్లా నవంబర్ 20 (యదార్థవాది) : ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామంలో 30 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా బిజెపి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి త్రినాథ్, మాట్లాడుతూ కులమత రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యవతి, ఎంపీటీసీ పుష్ప పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రాజేంద్రనగర్ నవంబర్ 20 (యదార్థవాది) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్పల్లిలో సోమవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హాథిరాం తెలిపారు. ఉప్పరపల్లి 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ (ఇండోర్ స్టేడియం) పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉప్పర్పల్లి పాత గ్రామం ఫోర్ట్ వ్యూ కాలనీ పరమారెడ్డి హిల్స్ గోల్డెన్ హెడ్స్ జనచైతన్య ఫేస్ 1 ఫేస్ 2, న్యూ ఫ్రెండ్స్ కాలనీ సన్ రైస్ హెరాన్స్ చింతల్ మెట్ నాయుడు కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హాథిరాం తెలిపారు. ఈ ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

పనిచేయని జగనన్న శుద్ధ జలం

పల్నాడు/చిలకలూరిపేట, నవంబర్20 (యదార్థవాది) : పట్టణంలోని బి.ఆర్.ఐ.జి మున్సిపల్ హైస్కూల్ లో గత కొన్ని నెలలుగా త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు తెలిపారు. మనబడి నాడు నేడు 2020 ఫేజ్-1 కింద జగనన్న శుద్ధ జలాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అయితే ఆ శుద్ధ జలం పనిచేయకపోవడంతో, తాగునీరు కోసం బయటకు వెళ్లి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు వాపోతున్నారు. త్రాగునీటి సమస్యను హెడ్మాస్టర్ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు మరియు కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి నీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

ప్రభుత్వ వివి, ఆలయ శాసన సభ్యులు గాంగుడ సునీత అన్నారు. ఆదివారం నాడు భువనగిరి పట్టణంలోని ఎస్.ఎల్.ఎన్.ఎస్ గార్డెన్స్ (డాక్టర్ తిరునగిరి ప్రాంగణం)లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న టీయూడబ్ల్యూజే శాఖను ఆమె అభినందించారు. దేశ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమానికి నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ కే.శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం వహించడం తమకు గర్వంగా ఉందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన భువనగిరి శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తమ కర్తవ్యాన్ని అంకితాభావంతో, నిజాయితీగా నిర్వహిస్తున్న జర్నలిస్టుల జీవనస్థితి దయనీయంగా ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సమాజ హితాన్ని కాంక్షిస్తూ, పవిత్రమైన జర్నలిజం వృత్తిని కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని శేఖర్ రెడ్డి భరోసానిచ్చారు. జిల్లాలో ఆపదలో వుండే జర్నలిస్టులను ఆదుకోడానికి సంక్షేమ నిధి ఏర్పాటుకు టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ చర్యలు చేపట్టాలని, ఇందుకు తనవంతు సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఏపీయూడబ్ల్యూజే సంఘం, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత ఆవిర్భవించిన టీయూడబ్ల్యూజే సంఘం దేశంలోనే అతిపెద్ద సంఘాలుగా గుర్తింపు పొందడం గర్వించదగిన విషయమన్నారు. దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ఐజేయూ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య భద్రతా, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తూ దేశ స్థాయిలో టీయూడబ్ల్యూజే అగ్రస్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. నిరంతర రాజీలేని పోరాటాలతోనే అది సాధ్యమైందని ఆయన అన్నారు. జర్నలిస్టుల కన్నీటి కష్టాలపై పాలకుల కళ్ళు తెరిపించడానికి మరెన్నో పోరాటాలు చేయకతప్పదని విరాహత్ స్పష్టం చేశారు. తెలంగాణ చిన్న, మధ్యతరహా పత్రికలు, మేగజైన్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పత్రికల పట్ల వివక్షత చూపితే సహించేది లేదన్నారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించేందుకు దశల వారిగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ సభలో శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పి చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే.అనీల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి వెంకటేశ్వర్ రావు, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి ఇంద్రారెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి ఎలిమినేటి జహంగీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మరాఠీ రవి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

దళితబందుతో జీవితాల్లో వెలుగులు

అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 20 (యదార్థవాది) : దళితబందు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ టీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండె రవికి మంజూరైన దళిత బందు పథకంతో ఏర్పాటు చేసిన శ్రీహరి బ్యాటరీ మరియు ఇన్వర్టర్స్ షాప్ ప్రారంభోత్సవానికి ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల ఎంపీపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగు నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి కొలన్ శ్రీధర్ రెడ్డి, టీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, మాజీ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, టీఆరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరశైవుల కార్తీక మాస వనభోజనాలు

కాప్రా, నవంబరు 20 (యదార్థవాది) : పవిత్ర కార్తీకమాసంలో నిర్వహించే కార్తీక వన భోజన సమారాధన ఆదివారం కాప్రా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో కుషాయిగూడ వాసవి శివానగర్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాప్రా సర్కిల్ కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్, జెర్రిపోతుల ప్రభుదాస్, టీపీసీసీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర కోశాధికారి దినేష్ పాటిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరశైవుల ఆధ్వర్యంలో ఉదయం దేవాలయంలో శివాభిషేకం, అర్చన నిర్వహించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా వనభోజన కార్యక్రమం ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పిల్లలు భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు, వీరశైవులు అతిథులను శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... వీరశైవులు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. వీరశైవ కులస్తుల సంక్షేమానికి తమ వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. బక్కంగా ఉండి వీరశైవ కులస్తులు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం కాప్రా అధ్యక్షుడు బండే గౌడ, ప్రధాన కార్యదర్శి బాలరాజ్, కోశాధికారి రవి, సలహాదారులు యావపురం విశ్వనాథం, గంగ ఈశ్వరయ్య, ఎం ఈ ఓ శశిధర్, శివానంద్, మెకానిక్ శివ, నెట్ శివ, గిరిజపతి, రామ్ శెట్టి, భీమ్ శంకర్, ఇమ్మడి వీరేశం, సిద్దేశ్వర్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శనిగరం ఆశోక్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలే సీపీఐకి బలం

పేదలకు సంక్షేమ పథకాలు దక్కేవరకు పోరాడాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, నవంబర్ 20 (యదార్థవాది) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దక్కేవరకు పేదవర్గాలను చైతన్యవంతం చేసి పోరాటాలవైపు నడిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు సూచించారు. శేషగిరిభవన్లో ఆదివారం జరిగిన సిపిఐ కొత్తగూడెం పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకులే సిపిఐకి బలమని వారు ఎదుర్కొంటున్నసమస్యలపై స్పందిస్తూ ఉద్యమాలు నిర్మించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని కోరారు. సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అర్హులైన పేదలకు అందే పరిస్థితి లేకుండా పోయిందని, ఎన్నికల సమయంలో అనేక హామీలు గుప్పించి గద్దెనెక్కతున్న భూర్జువా పార్టీలు ఆ తర్వాత హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ఇప్పటికి పేదలకు ఉండేందుకు ఇల్లు, చేసుకునేందుకు పని దొరకని పరిస్థితులు నెలకొన్నాయని ఇలాంటి వారిని సమీకరించి ఎర్ర జెండాను అందించాలని కోరారు. కేంద్రంలోని మోడీ పాలనలో పేదవాడు మరింత పేదవాడుగా, కుబేరులు మరింత కుబేరులుగా మారుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను అదాని, అంబానీ వంటి బడాబాబులకు కట్టబెట్టే చర్యలను అడ్డుకోవాల్సిన భాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె.రత్నకుమారి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు బోయిన విజయ్కుమార్, భూక్య శ్రీనివాస్, పి.సత్యనారాయణచారి, నేరెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేతృత్వంలో ఆదివారం నందిమునలాయిగుడా చౌరస్తాలో మెగా వైద్య శిభిరం కార్యక్రమాన్ని అస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించారు. బీపీ షుగర్ ఆస్తమా థైరాయిడ్ గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సుమారు 200 మంది పైగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని కార్పొరేట్ సంగీత తెలిపారు. వైద్య శిబిరానికి ఆపూర్వ స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి కార్యదర్శి మోంద్రా కొమరయ్య మైలర్డేపపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి శ్రీధర్ జిల్లా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బోన్నమొని మల్లేష్ యాదవ్ బీసీ మోర్చా ప్రధానకార్యదర్శి సుల్గే వెంకటేష్ రాష్ట్ర మెడికల్ సెల్ జాయింట్ కన్వీనర్ డా. దీపక్ శర్మ రామకృష్ణ వాసు నెళ్ళుట్ల జగన్ శ్రీనివాస్ వెంకటరెడ్డి విజయ్ గురుప్రీత్ సింఘ్ రాజేష్ పహిల్వాన్ ముఖేష్ ఎడ్లకాడి రవి వేణు శశికాంత్ బాలకృష్ణ వైద్య సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ బాబురావు కి నివాళు లర్పించిన మంత్రి

రాజేంద్రనగర్, నవంబర్20 (యదార్థవాది) : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ మాజీ కౌన్సిలర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మజ్జిగ బాబురావు యాదవ్ ఆదివారం మృతి చెందారు. ఆయన మరణ వార్తను తెలుసుకునీ బుద్వేల్ లోని బాబురావు యాదవ్ నివాసానికి చేరుకున్న జిల్లా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీ నేతలు స్థానికులు తదితరులు ఆయన పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేలమట్ల కాశయ్యకు ఘన నివాళి

హుజూర్ నగర్, నవంబర్20 (యదార్థవాది) : గరిడేపల్లి మండల పరిధిలో పొనుగోడుకి చెందిన నేలమట్ల కాశయ్య సంతాప సభ లో ఆదివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి పాల్గొన్నారు. కాశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి ఎంపీటీసీలు పరమేష్ సందీప్ కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం

సిద్దిపేట, నవంబర్ 20 (యదార్థవాది) : సిద్దిపేట పట్టణం లోని పద్మశాలి పోవ భవనంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం కాలపరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారిగా దూడం ఆగయ్య రిటైర్డ్ ఫ్రిన్సిపాల్ ని నియమించడం జరిగిందన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో జిల్లా వ్యాప్తంగా హుస్నాబాద్ గజ్వేల్ చేర్యాల దుబ్బాక సిద్దిపేట పట్టణం బెజ్జంకి మండలం లోని పద్మశాలీల అందరిని ఏకతాటిపై తెచ్చి వాళ్ళ కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ కరోనా కష్టకాలంలో బీద పద్మశాలీలకు చేనేత కార్మికులకు చేయూత అందించినట్టు తెలిపారు అనంతరం సిద్దిపేట పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం జిల్లా పద్మశాలి క్యాలెండర్లు ముద్రించి పంపిణీ చేయడం జరిగుతోందన్నారు. రాజకీయంగా పద్మశాలీల ఎదుగుదలకు జిల్లా వ్యాప్తంగా జిల్లా పద్మశాలి సంఘం విశేషంగా కృషి చేసిందని తెలిపారు. అట్టడుగు పద్మశాలిలకు ఆర్థికంగా సహాయము అందించడమే కాకుండా పద్మశాలిలలో బీదవారి పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర మల్లేశం ముదిగొండ శ్రీనివాస్ కృష్ణ దయాసాగర్ వంగారి శ్రీశైలం చేర్యాల వెంకన్న గూడూరు శీనువాసు కాముని రాజేశం కుమ్మరి కుంటరమేష్ అరగొండ మల్లేశం గోనె మార్కండేయులు లగిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

రాజేంద్రనగర్, నవంబర్ 20 (యదార్థవాది) : రాజేంద్రనగర్ నియోజకవర్గ శంషాబాద్ మండలంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి శ్రీధర్ జిల్లాకార్యదర్శి కొమ్మరయ్య ఓబిసి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు బుక్క క్రిష్ణ శంషాబాద్ పట్టణ ప్రాంత ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్, నవంబర్ 20 (యుదార్థవాది) : శంషాబాద్ మున్సిపల్ పరిధి ఆర్ఐ నగర్ కాలనీ వాసులు ఆవుల నర్సింగ్ రావు 18వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ మున్సిపల్ వైర్ పర్సన్ కౌండ్ సుష్మ మహేందర్ రెడ్డి జెడ్పీటీసీ నీరటి తన్నిరాజు ముదిరాజ్ తెరాస నాయకులు బుచ్చిరెడ్డి కొనమోళ్ళ శ్రీనివాస్ ఆయిల్ కుమార్ అయ్యప్ప స్వాములు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కాప్రా, నవంబరు 20 (యుదార్థవాది) : మార్కండేయనగర్ లోని కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో అవిరాల కొత్త కార్యవర్గాన్ని (2022-24) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బింగి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎం. పి.దాస్, దిడ్డి కృష్ణమూరి, వనమాల శంకర్, కార్యదర్శిగా వనం సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా గంజి శ్రీనివాసులు, కందగట్ల బాలరాజ్, రాపోలు సోమయ్య, కోశాధికారిగా తడక నరసింహ, డైరెక్టర్లుగా శ్రీమతి నక్కా శాంత, శ్రీమతి రాపోలు హేమలత, తెల్లా లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను వంగర మోహనరావు, తెల్ల మల్లయ్య, శీరం సత్యనారాయణ, గుర్ల అమర్నాథ్‌ల కమిటీ నిర్వహించింది. అంతకు ముందు అధ్యక్షుడు దార్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గత అయిదు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహించిన కార్యవర్గ దుడుకు దశరథ్ మార్కండేయ భవన్ నిర్మాణంలో తమకు వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందించిన దాతలకు, సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోశాధికారి వనం మాణిక్యం జమాఖర్చుల పట్టికను సమర్పించారు. ముఖ్య అతిథి, దిడి కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలివేరు యాదగిరి, కాప్రా సంఘం అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సూచించిన అనంతరం అందరికీ అభినందనలు తెలియజేశారు.

నిఘా నేత్రాల ఏర్పాటు

పాడేరు, నవంబర్ 20 (యుదార్థవాది) : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రత దృష్ట్యా పట్టణంలో నలుమూలలా మెగా కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.సతీష్ కుమార్ ఆదివారం అధికార లాంచనాలతో కొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపం ప్రారంభించారు. విశాఖపట్నం నుండి పాడేరు వచ్చు రహదారిలో అమ్మవారి పాదాలు, వంట్లమామిడి చెక్ పోస్ట్, నక్కల పుట్ వద్ద కెమెరాలు ఏర్పాటు చేశామని పట్టణంలో శతకం పట్టు సెంటర్, అంబేద్కర్ సెంటర్, సినిమా హాల్ సెంటర్,ఆర్టీసీ కాంప్లెక్స్ లో, చింతలవీధి వైపు బొకేలు జంక్షన్,11 అమ్మ కొండమ్మ, ఆలయ ప్రాంగణంలో, అరకు వైపు చింతల వీధి జంక్షన్, తర్రింగి కళాశాల, అక్షర పబ్లిక్ పాఠశాలతో పాటు పట్టణంలో వ్యాపార సముదాయాలు జన రద్దీ ఎక్కువగా ఉన్న తదితర ప్రాంతాల్లో 53 నిఘా కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానికులు వ్యాపారస్తుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో పాడేరు పట్టణమంతా తమ అధీనంలో ఉండేటట్లు ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే కొత్త జిల్లా ఏర్పడటంతో జిల్లాలో రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు రాకపోకలు తాకిడి ఎక్కువగా ఉన్నందున, శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

దశలవారీగా మౌలిక సదుపాయాలు

కార్పొరేటర్ సింగిరెడ్డి శీతిష సోమశేఖర్ రెడ్డి

కాప్రా, ఏఎస్ రావునగర్, నవంబర్ 20 (యుదార్థవాది) : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'కాలనీవాసులతో కార్పొరేటర్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శీతిష సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం డివిజన్ పరిధిలోని భవాని నగర్, శ్రీనివాస్ నగర్, పరిమళ నగర్, సుబ్రహ్మణ్య నగర్, మార్కండేయ నగర్, సుభాష్ చంద్ర నగర్, హన్స్ ఎవెన్యూ, వీరాట్ నగర్, పల్లె పారడైజ్, పల్లె ఎన్ క్లేవ్, నార్త్ కమలా నగర్, శకితాంత్ నగర్, సీతారాం నగర్, టిఎస్ ఐఐసి కాలనీ, పంచవటి కాలనీలకు సంబంధించిన కాలనీవాసులతో భవాని నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం శ్రీనివాస్ నగర్, అరుల్ కాలనీ, లక్ష్మీ నగర్, ఖ్యాదావన్ కాలనీ, ఆయోధ్య నగర్, త్యాగరాయ నగర్, రుక్మిణీపురం, విజయపురి, ప్రకాంత్ నగర్ పార్ట్, జ బ్లాక్ కాలనీలకు సంబంధించిన సమావేశాన్ని శ్రీనివాస్ నగర్ పార్కు టూ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆయా కాలనీలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి శీతిష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో దశలవారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త అంజిరెడ్డి, బి.రాఘవరెడ్డి, ఎన్. సంపత్ రావు, తుమ్మల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామి వారికి పూజలు చేశారు. సిద్ధులగుట్టలోని దత్తమందిరానికి పూనాది వేసింది మద నాంద స్వామిజీయేనని కమిటి సభ్యులు వెల్లడించారు. ప్రతీ ఏడాది కార్తీక బహుళ ఏకాదశి రోజున ఈ ఆరాధన భక్తుల సన్నిధిలో చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే మూలవిరాట్టుకు పూర్తాభిషేకం, ఆరాధన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ శైవ క్షేత్రమైన సిద్ధులగుట్టలోని కొండపై ప్రశాంత వాతావరణంలో నెలకొల్పిన ఈ ఆలయంకు వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లను దత్త మందిర నిర్వాహకులు కల్పించారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పీర్ మహమ్మద్ ఎన్నిక

ముస్లిం మైనారిటీ సంఘం అధ్వర్యంలో సన్మానం

వేములవాడ, నవంబర్ 20 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మూడవసారి (హ్యాట్రిక్) ఎన్నిక కాబడిన పీర్ మహమ్మద్‌ను ఆదివారం సంకెపల్లి గ్రామ ముస్లిం మైనారిటీ సంఘం అధ్వర్యంలో శాలువా, పూలమాలలతో, స్వీట్ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ వర్గం నుండి పీర్ మహమ్మద్ ఎన్నిక కావడం అభినందనీయమని, అన్నారు. అనంతరం తనను సన్మానించిన ముస్లిం మైనారిటీ నాయకులకు పీర్ మహమ్మద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్,కో-ఆప్షన్ సభ్యులు జమాల్,మైనార్టీ సంఘం సభ్యులు ఖసీమ్, సంజాన్, అజీద్, మస్తాన్, చాంద్ అంకూస్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

మధిరలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన లింగాల

మధిర, నవంబర్ 20 (యదార్థవాది) : తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామాలకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) విగ్రహావిష్కరణ ఆదివారం మధిర హెచ్ పి పెట్రోల్ బంకు సర్కిల్ నందు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా జరిగింది. అనంతరం ఐలమ్మకు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ. 2022 నుంచి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని ఆమె ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు.తెలంగాణ మట్టిలోనే పోరాట తత్వం ఉందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనమని లింగాల కమల్ రాజు చెప్పుకొచ్చారు.హక్కులకోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి తో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం, రాష్ట్ర ప్రభుత్వం కృషి సాగిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,మధిర పట్టణ,మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

మేడిపల్లి, నవంబర్ 20 (యదార్థవాది) : గత కొన్ని రోజులుగా మేయర్, డిప్యూటీ మేయర్ మధ్య జరుగుతున్న అవినీతిపై మాటలు యుద్ధం నిఘా పేపర్లో వరుసగా కథనాలతో ప్రచురితమైతున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఇవేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రజా సమస్యలు, ప్రజల అభివృద్ధి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న విధానాన్ని ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ప్రతిపక్షం అంటే ప్రజల వైపు నిలబడి ప్రత్యక్షంగా కొట్లాడే ప్రతిపక్షం ఎక్కడైనా చూస్తాం కానీ అన్నిటికీ వింతలా ఇక్కడ అధికార పక్షం కంటే ప్రతిపక్షమే ఎక్కువ మౌనం వహిస్తూ పేరుకు మాత్రమే ప్రతిపక్షంగా చెప్పుకు తిరుగుతున్నారు తప్ప ప్రజల వైపు నిలబడి ప్రజల కొరకు మాట్లాడే పరిస్థితిలో లేని విధంగా తయారయింది ప్రతిపక్ష నాయకులు పరిస్థితి. పీర్జాదిగూడ మెయర్ ను ఎండ గడుతూ వస్తున్న కథనాలపై కూడా స్పందించే తీరికలేదు, ఓపిక లేదు, ఎందుకంటే ప్రజలు వీరికి కల్పించిన ప్రతిపక్ష హోదాను సైతం లెక్క చేయక తమకు సంబంధం లేని ప్రాంతంగా వ్యవహరిస్తున్నారు. సర్వే నెంబర్ 1, సర్వే నెంబర్ 62,సర్వేనెంబర్ 10, 11... ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో సర్వే నంబర్లు ప్రభుత్వ భూమి అన్యక్రాంతమవుతు అనునిత్యం వార్తల్లో నిలుస్తున్న సంఘటనలు చూసి కూడా ప్రశ్నించలేని ప్రతిపక్షం ఎందుకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? కోట్ల రూపాయల అవినీతి ఒక వైపు జరుగుతున్నది ఒకవైపు,మరోక వైపు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న పరిస్థితి

ఇంకోవైపు.పిర్జాదిగూడ అవినీతి తీవ్ర స్థాయిలో ఉన్నప్పటికీ దానిని ప్రశ్నించే పని ప్రతిపక్షాన్ని అయినా మౌనం... రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తం అయినా ప్రతిపక్షం మౌనం.? వీధి దీపాలు వెలుగవు అయినా ప్రతిపక్ష మౌనం. త్రాగునీటికి అవస్థలు అయినా ప్రతిపక్షం మౌనం. విద్యుత్ సమస్యలు అయినా ప్రతిపక్ష మౌనం. 80 కోట్ల బడ్జెట్ తో ఉన్న కార్పొరేషన్ లో ప్రజా సమస్యలు ఎన్నో ముడిపడి ఉంటాయి. ఇంత పెద్ద కార్పొరేషన్ కి సంబంధించి ప్రతిపక్షం తీరు ఇంత అద్వాన స్థితిలో ఉండడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. తప్పు చేసే అధికార ప్రక్షాన్ని ప్రతిపక్షం ప్రశ్నించే స్థితిలో లేకపోవడం బాధాకరమని పలువురు బాహాటంగానే మాట్లాడే పరిస్థితి నెలకొన్నది అంటే మనం అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి నాయకులు రేపు ఎన్నికల్లో వస్తే ఎవిధంగా వచ్చి మమ్మల్ని ఓట్లు అడుగుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? ఎన్నికల అప్పుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజల ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్య ఉన్న నాయకుడికే పట్టం కడతామని బాహాటంగానే ప్రజలు తమ మనోభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు మౌనాన్ని వీడి ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్య పట్ల వెన్నంటి ఉండి పోరాడుతారో లేక అదే మౌనాన్ని పాటిస్తూ కాలాన్ని వెల్లదీస్తారో చూడాలి.

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్యేలు

తిరుపతి, నవంబర్ 20 (యదార్థవాది) సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో పలు కార్యక్రమాలలో డిప్యూటీ సీఎం, స్థానిక శాసన సభ్యులతో కలిసి పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొనేందుకు నాయుడుపేట విచ్చేసిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తికి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదర్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మొదటగా నాయుడుపేట గోమతి సర్కిల్ నుండి స్వర్ణముఖి నది వరకు నిర్మించ తలపెట్టిన నాలుగు లైన్ల సీసీ రోడ్ నిర్మాణనికి శంఖుస్థాపన చేశారు. అనంతరం నాయుడుపేట కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేయబడిన పోలీసు సబ్-డివిజన్ భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం స్థానిక శాసనసభ్యులు సంజీవయ్య ప్రసంగిస్తూ సూళ్లూరుపేట, నాయుడుపేట పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ సబ్-డివిజన్ నాయుడుపేటకు తీసుకు రావడంలో సంజీవన్న కృషి ప్రశంసనీయమని, అయన కష్టపడే వ్యక్తని ల్, అభివృద్ధిని కాంక్షించే వ్యక్తని సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారలు అందిస్తానని తెలియజేసారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని సంజీవయ్య అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తని అలాంటి వారికి కోపం సర్వ సాధారణమైన విషయమని అలాంటి చిన్న చిన్న విషయాలు పెద్దవిగా ఆలోచించు కోకుండా అందరూ కలిసి కట్టుగా సంజీవయ్యకి అండగా ఉండాలని ఆలాగే కష్ట పనిచేసి పార్టీ విజయానికి కృషి చేసి జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రి చేసుకుందాం అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్యీలు బల్లి కళ్యాణ్ చక్రపర్తి, వాకాటి నారాయణ రెడ్డి, ఎన్.డి.సి.సి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాయుడుపేట మునిసిపల్ చైర్మన్ కటకం దీపిక, జడ్పీటీసీలు, ఎంపీపీలు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

ఘనంగా సహస్ర దీపోత్సవం

బోయినిపల్లి, నవంబర్ 20 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సహస్ర దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంఘమేశ్వర ఆలయంలో ఘనంగా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూలపెల్లి స్వప్న అంజన్ రావు పాల్గొని మాట్లాడుతూ మా విలాసాగర్ గ్రామంలోని ఆలయంలో సహస్ర దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసం అత్యంత పవిత్రమైన మాసమని, దీపారాధన చేస్తే సర్వ అరిష్టాలు దూరమై సుఖసంతోషాలు కలుగుతాయని అందుకే ప్రతి గ్రామంలో మైవేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమాలను ఆలయాల్లో నిర్వహిస్తున్నామని దీనికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పురాణం శ్యామ్ ప్రసాద్ శర్మ, గొండ ప్రసాద్, రత్నంపేట దిలీప్, మధు కవిత, గొంగళ్ళ శ్రీదేవి, చంద్రగిరి ప్రవంతి, గోపన్నగారి నీరజ, ప్రతాప వనజ, గోపన్నగారి చంద్రకళ, ప్రతాప శ్రీచందన, గోపన్నగారి సరిత, మాదాడి వేణుగోపాల్ రావు, మామిడాల శ్రీనివాస్, గంప సత్తయ్య, పడమా టింటి సత్తయ్య, బూర నాంపెల్లి, ఆర్. ఎం.పి. రాజేశం, గ్రామ ప్రజలు దీపోత్సవం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని భక్తిని చాటుకున్నారు.

భింగల్,నవంబర్ 20 (యదార్థవాది) మండలం దేవున్ పల్లి గ్రామనికి చెందిన భూక్య రఘు ఇటీవల బషీరాబాద్ గ్రామంలో బైక్ పై నుండి కిందపడి చనిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించి 10000 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

శుభకార్యాల్లో మాజీ చైర్మన్

వేములవాడ, నవంబర్ 20 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో జరిగిన పలు శుభకార్యాల్లో ఆదివారం వేములవాడ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, తెరాస పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా గోస-భాజపా భరోసా కార్యక్రమంపై సమావేశం

బోయినిపల్లి భాజపా మండలాధ్యక్షులు గుడి రవిందర్ రెడ్డి

బోయినిపల్లి, నవంబర్ 20 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో ఆదివారం బోయినిపల్లి మండల భాజపా మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డ్ అధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున "ప్రజాగోస-బిజెపి భరోసా" అనే కార్యక్రమంతో బోయినిపల్లి మండలంలో మోటార్ సైకిల్ ర్యాలీ కి ప్రతి బూత్ నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, భారత ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రతీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వివరించి,అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను ఎండగట్టడానికి గ్రామ గ్రామానా మోటార్ సైకిల్ ర్యాలీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బల మహేష్ కృష్ణ,బిజెపి నాయకులు ఏనుగుల కనకయ్య,బిజెపి కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బోయినిపల్లి గ్రామ అధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, భాజపా మండల ఉపాధ్యక్షులు సారంపల్లి రాజు, ఇల్లందుల బాలయ్య, బిజెపి మండల కార్యదర్శి, బిజెపి నాయకులు బొంగోని అశోక్ గౌడ్, చింతలకోట శ్రీనివాస్, తిరుపతి కిషన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి,భాజపా నాయకులు కొండం శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎడపల్లి పరశు రాములు, ఆవుల లక్ష్మణ్, కడుకల నాగరాజు, డబ్బు వెంకటరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొంకటి హరీష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మిరియాల శరత్,చంద్రారెడ్డి,లింగంపల్లి అనిల్, ఏనుగుల అనిల్, బూత్ కమిటీ అధ్యక్షులు,సోషల్ మీడియా కన్వీనర్లు, మండల భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన...

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి, నవంబర్ 19 (యదార్థవాది) : సీఎం జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ప్రజల వద్దకే మెరుగైన పాలనను తీసుకొచ్చేందుకు సచివాలయం వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఆదివారం ఓటేరు పంచాయతీలో మోహిత్ రెడ్డి గడప గడప కు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీకి అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలు గడప గడప కార్యక్రమానికి విశేష సంఖ్యలో తరలివచ్చారు. మోహిత్ రెడ్డి వెంట నడిచారు. ఓటేరు గ్రామ ప్రజలతో మమేకమైన మోహిత్ రెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం అందించే పథకాలు సకాలంలో అందిస్తున్న సీఎం జగన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా ప్రజలకు అండగా నిలిచే నాయకుడని కొనియాడారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మాస్కులు, ఆయుర్వేద మందులు, పండ్లు, కోడి గుడ్లు, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి భరోసా కల్పించారని పేర్కొన్నారు. అంతే కాకుండా విశేష పర్వదినాల్లో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపేన పంపిణీ చేస్తూ మా మదిలో నిలుస్తున్నారని తెలియజేశారు. మీ ఆదరణ ఇలాగే ఉండాలని, 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలని మోహిత్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

ఎంపీపీకి వినతులు..

మహా పాదయాత్రలో భాగంగా ప్రజలు తమ సమస్యలను మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కాలువలు, రోడ్లు వేయాలని కోరారు. స్పందించిన ఎంపీపీ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. మహా పాదయాత్రలో నక్కల కాలనీ ప్రజలు ఆత్మీయతను చాటుకున్నారు. వినాయక రజకుల కాలనీ,ఈశ్వర్ రజకుల కాలనీ, పద్మావతి రజకుల కాలనీ, సమతా నగర్, నక్కల కాలనీ, శ్రీవారి నగర్, సుగాల కాలనీ, మిట్ట ఇండ్లు, ఎస్సీ కాలనీ, రెవెన్యూ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, కట్ట కింద ఇండ్లు, పేపర్ కాలనీ, గణేష్ నగర్, డీఎస్. రెడ్డి నగర్ లలో మోహిత్ రెడ్డి పాద యాత్ర గడప గడపకు సాగింది. పంచాయతీ కార్మికులకు ఏటా అందించే యూనిఫాం ను ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు. అంతే కాకుండా చెత్త సేకరణకు కొనుగోలు చేసిన ఆటోను ఎంపీపీ ప్రారంభించారు.

రూ.6.30 కోట్లతో అభివృద్ధి పనులు

ఓటేరు పంచాయతీలో రూ.6.30 కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నట్లు ఎంపీపీ పేర్కొన్నారు. కొన్ని పనులు ఇప్పటికే పూర్తి కాగా మరి కొన్ని పనులు పురోగతిలో ఉన్నట్లు వెల్లడించారు. అన్ని కాలనీలలో రూ.1.08 కోట్లు సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాలువల ఏర్పాటుకు రూ.83.85 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విదుదల మాధవ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు మహీధర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి రాజా, ఉప సర్పంచ్ బిగాల చంద్రమౌళి, ఇస్మాయిల్, ఎం.కిరణ్, వార్డు మెంబర్ చంద్రకళ, ఎంపీటీసీ రాణమ్మ, ముని రాజా, వార్డు మెంబర్ మేకల మహేష్, వార్డు మెంబర్ బద్వేల్ సాయిరాం, వార్డు మెంబర్ జడపల్లి పార్వతి, మాజీ ఎంపిటిసి ఆర్ముగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తల అమ్ములు సుబ్రహ్మణ్యం, ఓటేరు ఎంపీపీ స్కూల్ చైర్మన్ ఏలుమలై తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత కక్షలతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే పద్ధతి మాను కోవాలి

- ప్రజా పోరాటాల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి
- గ్రామ సచివాలయాల వద్దనే ప్రజా పోరాటాలు నిర్వహించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

సత్యవేడు, నవంబర్ 20 (యదార్థవాది) రాష్ట్రం లో అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత కక్షలు తో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే పద్ధతి మానుకొని రాజకీయ దృష్టితో మెలగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి సూచించారు. ఆదివారం సత్యవేడు నియోజకవర్గం సమితి సమావేశం వరదయ్య పాలెం మండల కేంద్రము లో ఓ ప్రైవేట్ హాల్ లో చంద్ర బాబు అధ్యక్షత న జరిగింది, ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో అభివృద్ధి పూర్తిగా దెబ్బతిన్నదని, అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూడకుండా ప్రతి పక్ష పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ మంత్రుల దగ్గర మాట్లాడించడం మంచిది కాదన్నారు, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకు నిధులు ప్రత్యేక హోదా కోసం కలిసి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే సీపీఐ పార్టీ ఈనెల 26 న ప్రత్యేక హోదా కోసం డిల్లీ లో ధర్నా నిర్వహిస్తున్నట్లు, డిసెంబర్ 5 న టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా లు, డిసెంబర్ 12 నుండీ కడప ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర జరుగుతున్నట్టు తెలిపారు. స్థానిక ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ పోరాటాలకు సిద్ధమై పోరాడితే మన పార్టీ కి ప్రజల నుండి గుర్తింపు వస్తుందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న ప్రతి శాఖ సమావేశాలు డిసెంబర్ నెలలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు ఇబ్బంది కలిగించే మోటర్లకు విద్యుత్ మీటర్లు బిగించడాన్ని నిరసిస్తూ పోరాటానికి సిద్ధం కావాలి అని చెప్పారు, ప్రతి పోరాటం గ్రామ సచివాలయం వద్ద నే కార్యక్రమాలు చేయాలన్నారు. పార్టీ సభ్యత్వం రెన్యువల్ చేస్తూ, కొత్త సభ్యత్వం పెంచి నూతన శాఖలు ఏర్పాటు చేయాలని సూచించారు. వరదయ్య పాలెం మండలం లో 200 వందల పై చిలుకు ఫ్యాక్టరీ లు పేదల భూముల్లో నిర్మించుకుని ఉన్నా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నెల్లురు తాగేలి హరిజన వాడ లో స్కూల్ నిర్మాణం విషయం లో కుల వివక్షత ను తీసుకు రావడం అత్యంత బాధాకరమన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజక వర్గ ఇంఛార్జి చిన్నం పెంచలయ్య, నియోజక వర్గ కార్యదర్శి ఎ.చిన్ని రాజ్ మాట్లాడుతూ అన్నీ మండల్లాలో ప్రజా సంఘాల నిర్మాణం చేయాలని కోరారు . ఈ నియోజక వర్గం ఎస్ సి నియోజక వర్గం అని చెప్పడమే తప్ప దళిత గిరిజనులకు మేలు జరిగిన పరిస్తితి లేదన్నారు . పేరుకే దళిత ఎమ్మెల్యే తప్ప ఆ వర్గ పేదలకు చేసింది ఏమీ లేదన్నారు . ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ చేసే పోరాటం లో ప్రజలందర్ని భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, చంద్ర బాబు, సిద్దులయ్య, తరుణ్, కత్తి ధర్మయ్య, చింతా రవి, కృష్ణ మూర్తి, చంద్ర, మురళి, నాగార్జున, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఘన స్వాగతం

తాండూరు, నవంబర్ 20 (యదార్థవాది) : ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం తర్వాత ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదివారం తాండూరు పట్టణానికి చేరుకోవడంతో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలో నుండి అధిక సంఖ్యలో పార్టీని తాండూరు పట్టణ కేంద్రంలోని బిలేమున్ చౌరస్తా నుండి భద్రేశ్వర గుడి వరకు ర్యాలీగా చేరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గీయులైన టిఆర్ఎస్ కార్యకర్తలు జోష్ గా రోహిత్ రెడ్డికి జై అంటూ నినాదాలు చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూర్ అభివృద్ధి నిమిత్తం టీజెపి నాయకులు ప్రకటించిన 100 కోట్ల వ్యవహారాన్ని వదులుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విషయం తెలియజేశానని పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని తెలిపారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్ సయం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దీపా నర్సింహులు, గ్రంధాలయ ఛైర్మన్ రాజు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రాజా సింగ్ ను కలిసిన బిజేపీ శ్రేణులు

రాజేంద్రనగర్, నవంబర్ 20 (యదార్థవాది) : రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆదివారం గోశామహల్ శాసనసభ్యులు టి.రాజసింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం రాజసింగ్ పై తప్పుడు కేసులు బనాయించి 72 రోజులు జైలో లో పెట్టడం అమానుషమని బంతిని గోడకేసి ఎంత ఉధృతంగా కొడితే అంతకు రెట్టింపు ఉధృతతో బంతి తిరిగిరావడం ఎంత సహజమో రాజసింగ్ ని ఇబ్బందులకు గురిచేయాలని చూసిన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఓటమి పాలైనట్టే అన్నారు. ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందని రాజాసింగ్ కి ప్రజల ఆశీస్సులతోపాటు భాగ్యలక్ష్మి అమ్మవారి దీవనలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగట్టు జగన్, ఎడ్లకాడి రవి శేఖర్ గద్దం నవీన్ అత్తాఫార్ డివిజన్ టీజేపీ ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ పాల్గొన్నారు..

ముదిరాజ్ జెండా పండుగ విజయవంతం చేయాలి

ఇచ్చన్నపేట, నవంబర్ 20 (యదార్థవాది) : మత్స్యశాఖ దినోత్సవం వురస్కరించుకుని జగగామ జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో ముదిరాజ్ జెండాను ఎగురవేయాలని జెడ్పీ వైస్ ఛైర్ పర్సన్ భాగ్యలక్ష్మి అంబయ్య పిలుపునిచ్చారు. అదివారం సాయంత్రం ఆమె మాట్లాడుతూ ఇంత వరకు ఏ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడలేదన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాకనే ముదిరాజులకు ఉచితంగా వాహనాలతో పాటు చేపపిల్లలు అందిస్తుందన్నారు. ముదిరాజులంతా మరింత ఏకం కావాలన్నదే తమ లక్ష్యమన్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేడు జెండా పండుగలు నిర్వహించాలన్నారు. 18 ఏండ్లు నిండిన యువకులంతా సంఘంలో సభ్యులుగా చేరాలన్నారు. ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ నేతృత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందన్నారు. అంతే కాకుండా 50 ఏండ్లు నిండిన వారికి పింఛన్ వర్తింప చేయాలని, టీసీడి నుంచి టీసీ ఏకి మార్చాలని సీఎంని కోరడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఇందుకు సీఎం ఓ కమిషన్ కూడ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఇచ్చన్నపేటలోని ఆలేరు రోడ్డులో మత్స్యపారిశ్రామిక సంఘం స్థలంలో జెండాను ఉదయం 9 గంటలకు ఆవిష్కరించడం జరుగుతుందని, ముదిరాజు లంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

దేవుని పడకల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు వినతి



బాలాపూర్, నవంబర్ 20 (యదార్థవాది) : తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని తలకొండపల్లి మండలం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కస్తూరి పాండురంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా ఆదిశగా ఆలోచిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ నేటి గ్రంథాలయాలే రేపటి తరాలకు విజ్ఞాన భాండాగారాలని, వాటిని నిర్లక్ష్యం చెయ్యకుండా, పరిరక్షించి, పెంపొందించే క్రమంలో కెసిఆర్ నేతృత్వంలో కెటిఆర్ ఆలోచనకు అనుగుణంగా గ్రామ స్థాయిలో కూడా ప్రజలకు గ్రంథాలయ సేవలు అందించాలన్న సంకల్పంతో విద్యాశాఖ మంత్రి సహకారం జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతో జాయింట్ కలెక్టర్ వర్చువల్‌గానే మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల తీర్చిదిద్దాలా చర్యలు తీసుకుంటూ పౌర పఠన మందిరాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కస్తూరి పాండురంగా రెడ్డి అన్నారు. అందులో భాగంగా దేవుని పడకల్ గ్రామ పంచాయితీ వారు హాల్ కేటాయిస్తే యం ఎల్ ఏ గార్ల ఫైపాల్ యాదవ్ కోరిక మేరకు త్వరలోనే పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్. తిరుపతి, మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు మల్లేష్, మాజీ యం.పి.టి. సి అంజయ్య గౌడ్ మరియు టి ఆర్ ఎస్ నాయకులు మద్దూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యంకొనుగోలు..

కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జోగులు

రాజాం, నవంబర్ 20 (యదార్థవాది) : ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శనివారం మండలంలోని పీ ఎన్ ని ఎన్ ఆధ్వర్యంలో పంగర మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ, దళారులు మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా, గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులు నేరుగా తమ పంటలను పంటను, విక్రయించేందుకు సరైన మార్గం అన్నారు. ధాన్యం సాధారణ రకం క్వింటాకు 2040 రూపాయలు గాను గ్రేడ్ ఏ రకం 2060 రూపాయలు గాను, ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. మద్దతుధర పొందుటకు, కావలసిన నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజుల్లోపు వారి ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు మధ్యవర్తులను నమ్ము మాసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.

రెండో విడత దళిత బంధును విడుదల చేయాలి

మహబూబాబాద్, నవంబర్ 20 (యదార్థవాది) : టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు రెండవ విడత కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించి దళితులకు న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యసలం కిరణ్, దుబ్బల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం లోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నారు మాట్లాడుతూ రెండో విడత దళిత బంధు ను నియోజకవర్గానికి 1500మందికి రొవ్వున ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ దాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. కే ఈ నంబర్ 342ప్రకారం దళితులందరికి 3000యానిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా దళితులపై జరుగుతున్న దాడులను నేటికీ దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనాన్ని అసమానతలను నిర్మూలించడం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 300 మంది సామాజిక కార్యకర్తలను సమీకరించి ఈనెల 27,28 తేదీలలో సామాజిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సామాజిక శిక్షణా తరగతులు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరుగుతాయని ఈ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.కెవిపిఎస్ ఆవిర్భావం నాటి నుండి ఎన్నో చట్టాలను సాధించిందని కుల వివక్షతను రూపుమాపేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లలో రెండు గ్లాసుల పద్ధతి నేటికీ కొనసాగుతుందని దీనిని బద్దలు కొట్టాలని పిలుపునిచ్చారు. వివక్షత రూపాలను ఎదుర్కొనేందుకు దళిత సామాజిక కార్యకర్తలందరూ ముందుండి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న మండల అధ్యక్షుడు తొప్పుల్ల విజయ్, కోఛాధికారి వినయ్, గాజుల రవి, నందిపాటి నవీన్ ,చింత వెంకటేష్, జినక అశోక్, రంజిత్, ఉపేందర్, విక్కస్ ,కల్పన, అరుణ, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

హక్కులను హరించి వేస్తే.. ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

డిసెంబర్ 18 న భారీ బహిరంగ సభ

వినుకొండ, నవంబర్ 20 (యదార్థవాది) : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం లోని గల సిపిఎం కార్యాలయంలో నగర భేరి సేవలాల్ సేన నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీ సంఘాల నాయకులు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల హక్కులను హరించే విధంగా జీవో నెంబర్ 52 ను విడుదల చేయడం దారా దుర్మార్గమైన చర్య అన్నారు.సబ్ ప్లాన్ నిధులు, కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాడుకున్నా చూస్తూ ఉరుకున్నాము, మాకు ఉన్న 6శాతం రిజర్వేషన్లలో బోయ కులస్తులతోపాటు ఇతర సామాజికవర్గాలకు చెందిన వారిని కలిపితే సహించేది లేదు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు సిద్ధం అవుతున్నామని నాయకులు పేర్కొన్నారు. పాల్గాడు జిల్లా నర్సరావుపేట లో డిసెంబర్18వతేదిన భారీ నిరసన ప్రదర్శన, బహిరంగ సభ్ నిర్వహించి వినతిపత్రాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగాలా భేరి సేన రాష్ట్ర అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్, ఏపీ గిరిజన సంఘాల బక్కవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ పాండు నాయక్,నాయకులు పాలవర్తి శ్రీనివాసరావు, నేనావత్ బాల్జా నాయక్,దేవర దేవీక్,బాజావత్ చిన్న నాయక్,తస్సీరు తిరయ్య, బాజావత్ బాబు నాయక్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గిరిజన విప్లవ వీరుడు బిర్సాముండా కు ఘన నివాళి

ఏ పి గిరిజన సంఘాల బక్కవేదిక నాయకులు

చిలకలూరిపేట, నవంబర్ 20 (యదార్థవాది) : స్వాతంత్ర్య సమర యోధుడు, అడవిజాతి ప్రజల కోసం పోరాటం చేసి వారిలో విప్లవ స్ఫూర్తిని నింపిన వీరుడు బిర్సా ముండా జయంతి ఏ.పి.సి గిరిజన సంఘాల బక్కవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సుమారు 25 ఏళ్ల వయసులోనే ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై వీరోచితంగా పోరాడిన ఘనత అనకు దక్కుతుందని కొనియాడారు. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లోని ఛోటానాగ్పూర్ ప్రాంతాల్లో స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిపను తరిపికొట్టేయడానికు కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికి భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం ఉందటంతో పలువురు రాజకీయ నాయకులు ఆకర్షితులవుతున్నారని నాయకులు తెలిపారు. అంతేకాకుండా ఇతను స్వతహాగా జానపద నాయకుడు కావడంతో జార్ఖండ్ రాష్ట్రంలో గల రాంచీలో ఉన్న విమానాశ్రయానికి ఇతని పేరు పెట్టడం గొప్ప విశేషం. ఆయన గిరిజన తెగలోని ముండా జాతికి చెందినవారు కావడంతో ఆగౌరవ ఆయనకే దక్కుతుందని నాయకులు కొనియాడారు. అటువంటి మహనీయుని ఈ రోజు స్మరించుకోవడం చాలా సంతోషం దాయకమని, ప్రస్తుత నాయకులు, యువకులు ఆయన్ను ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు తెలిపారు. కార్యక్రమానంతరం చిన్న నాయక్‌కి ఘన సన్మానం జరిగింది. మాచర్ల నియోజకవర్గ పరిధిలోని సాగర్ కు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతల తండా గ్రామానికి అధికారులు రోడ్డు వేయడంలో విఫలమయ్యి పలు వాహన రాకపోకలకు, పాదాచారుల పడుతున్న ఇబ్బందులను గమనించిన వాంకిడావత్ చిన్న నాయక్ తన సొంత ఖర్చులతో రోడ్డు వేశారని వక్తలు కొనియాడారు. ఆయా ప్రాంతంలో ఉన్న మొక్కలను తొలగించి ఊరికి రోడ్డు వేయించిన ఘనత ఆయనకు దక్కుతుందని పేర్కొన్నారు. ఆయా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆయనను అభర్యంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల బక్కవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, పట్టణ గౌరవ అధ్యక్షులు బాజావత్ చిన్న నాయక్,గోపి నాయక్, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కొండ్రుముట్ల నాగేశ్వరరావు, ముదుగుల గోపి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రియల్స్ ఆధ్వర్యంలో..

టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

తిరుపతి, నవంబర్ 20 (యదార్థవాది) : రియల్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు ఆ సంస్థ కార్యదర్శి సాకం కృష్ణమూర్తి తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర చిత్తూరు వారి నిర్వహణలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో వారి సహకారంతో రియల్స్ స్వచ్ఛంద సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆటానీయ విద్యాలయం, తీపకోవ, తిరుపతి నందు టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు, అదివారం టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు వితరణ చేసినట్లు రియల్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి సాకం కృష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రవీణ్ కుమార్, జిల్లా సమన్వయ అధికారి, నెహ్రూ యువ కేంద్ర, చిత్తూరు వారు మాట్లాడుతూ వెనుకబడిన మహిళలు ఆర్థికంగా ఎదగాలని, స్వతంత్రంగా సంపాదించుకొని వారి కాళ్లపై వారు అర్థికంగా నిలబడాలని అందులో భాగంగానే శిక్షణ పొందిన అర్హులైన మహిళలకు సర్టిఫికెట్స్ ఇచ్చామని తెలిపారు. సాకం కృష్ణమూర్తి మాట్లాడుతూ వెనుకబడిన మహిళలందరూ అర్థికంగా ఎదగాలన్నదే రియల్స్ సంస్థ లక్ష్యం అని, అందులో భాగంగానే మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇవ్వామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి బాబు రెడ్డి గారు, 30 మంది మహిళ సంఘ సభ్యులు, రియల్స్ సంస్థ ప్రతినిధులు ఉమా మహేశ్వరి, హేమావతి పాల్గొన్నారు.

ప్రజాసేవకు దాసోహం.. అభివృద్ధికై ఆరాటం.

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.

కరీంనగర్, నవంబర్ 20 (యదార్థవాది) : కరీంనగర్ జిల్లా లోని మానకొండూర్ మండలంలో తొలిపొద్దు వర్ధంతులలో భాగంగా లింగాపూర్, వెల్లి, రంగసేట, పచ్చునూర్, ఊటూర్, వేగురుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో వేకువ జాము నుండి మధ్యాహ్నం వరకు విస్తృతంగా రక్తదిరాలు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, లబ్ధిదారులు ఇళ్లకు నేరుగా వెళ్లి కళ్యాణలక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. మృతులకు కుటుంబాల పరామర్శ. వివిధ గ్రామాలలో పలు సమస్యలతో మరణించిన కుటుంబలను పరామర్శించారు. రంగసేట గ్రామంలో ఎమ్మెల్యే రసమయి సైకిల్ తొక్కుతూ గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచన క్రిసివాస్ రెడ్డి, పి ఏ సి ఎస్ అధ్యక్షులు మద్దసాని ప్రవీణ్ రెడ్డి అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు,పాక్స్ డైరెక్టర్స్ టిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

చిలకలూరిపేట, నవంబర్ 20 (యదార్థవాది) : మండలంలోని 14 గ్రామాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం క్రింద లబ్ధిదారులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రౌండింగ్ మేళలో 378 మందికి ఇళ్ళు మంజూరయ్యాయి. "ఆవాస్ దివాస్" కార్యక్రమము క్రింద నిర్వహించిన అవగాహన సదస్సు మరియు గ్రౌండింగ్ మేళ సోమవారం కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట స్పెషల్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కలెక్టర్ జి.వసంత బాబు, హౌసింగ్ డిఇయస్.వెంకట్రావు, ఎంపిడిఓ వి.హేమలత దేవి,హౌసింగ్ ఎఇ అలరాజు ఏపివిఓ ఫణి బాబు, పంచాయతీ కార్యదర్శి కె.ఆర్ళ కుమార్,సర్పంచ్ బి.తిరుపతయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ బోర్డ్ ఆవిష్కరణ

వెజ్జంతి, నవంబర్ 20 (యదార్థవాది) మండల కేంద్రంలోని 9 10 వవార్డ్ ముఖద్వారంలో ఆదివారం అంబేద్కర్ నగర్ బోర్డ్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగంధ్ర కవిత,సర్పంచ్ ద్యానపల్లి మంజుల, ఎంపీటీసీ గుబిలి శారద, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్,వార్డ్ సభ్యులు లింగాల శ్రీనివాస్,లింగాల కల్పన,లతో కలిసి బోర్డ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎంపీపీ లింగాల నిర్మల,జెడ్పీటీసీ కనగంధ్ర కవిత,సర్పంచ్ ద్యానప పల్లి మంజుల మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుని పేరు పెట్టడం అభినందనీయం అని,మహనీయుని బాటలో గ్రామ ప్రజలు నడవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు దీటి బాల్ నర్సు, జిల్లా నాయకుడు తాడి చెట్టు భూమయ్య,మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి శేషు కుమార్, సీనియర్ నాయకులు పాప్టెపెల్లి లక్ష్మణ్, లింగాల బాబు,జంగిటి చంద్రయ్య, బోనగిరి అనందం, బోనగిరి లక్ష్మణ్,లింగాల బాబు, రామంచ మల్లేశం,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వడ్లూరి వర్ధమాలు,సీపీఐ నాయకులు బోనగిరి రూపేష్, బోనగిరి నవీన్, గాయకుడు బోనగిరి బాల తిరుపతి, మహంకాలి ప్రవీణ్, మిద్దె శంకర్,లింగాల మల్లయ్య,రామంచ సంజీవ్, బోనగిరి ఆశోక్,జుట్టు మధు, లింగాల శ్రీనివాస్, మంకాల శంకర్, లింగాల కిషన్ తదితరులు పాల్గొన్నారు

బాల రత్న పురస్కారం అందుకున్న తడపాకల్ విద్యార్థిని

ఎరగట్ల,నవంబర్20(యదార్థవాది):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దేగల వైష్ణవి బాల రత్న పురస్కారం ను అందుకుంది. కమలాకర కళాభారతి ట్రస్ట్ వారు బాలల దినోత్సవంను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులకు పురస్కారాలను అందజేస్తారు.సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తూ,కథలు కవితలు రాస్తూ అనేక బహుమతులను అందుకోవడమే కాకుండా,ఈ మధ్యనే అమ్మ అనే నరక వచన శతక పుస్తకమును రాసి ఆవిష్కరించినందుకు గర్తించి ఈ పురస్కారాన్ని బి. సి.కమిషన్ ఛైర్మన్ శ్రీ వకుళ భరణం కృష్ణ మోహన్ గారు మరియు ఎం.ఎల్.ని సురభి వాణి దేవి గారు ఇతర పెద్దల చేతుల మీదుగా హైదరా బాదు లోని శ్యామలగు గానసభ లో జరిగిన ఆబార్డు ఫంక్షన్ కార్యక్రమంలో పురస్కారాన్ని వైష్ణవి అందుకున్నదని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు.పురస్కారం స్వీకరించిన వైష్ణవిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.